# మీ వెంటే మేమూ..!

- భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపుతాం..
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైఎస్ఆర్‌టిపి నేతల నిర్ణయం
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావుని మర్యాదపూర్వకంగా కలిసిన పార్టీ నాయకులు
- జిల్లా అభివృద్ధికి రేగాతోనే ఉంటామని ప్రకటన...

## రేగా గెలుపులో పాలుపంచుకుంటాం..



**శామ్, ఆగష్టు28(కెరటం ప్రతినిధి)**

రేగా గెలుపులో పాలుపంచుకుంటామని.. భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపుతామని, జిల్లా అభివృద్ధికి రేగాతోనే ఉంటామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైఎస్ఆర్‌టిపి నేతలు కొందరు నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కేంద్రాల్లో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుని ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో పినపాక మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గ వైఎస్ఆర్‌టిపి ఇన్‌చార్జ్ మాకమళ్ల ప్రదీప్ కుమార్, వైఎస్ఆర్‌టిపి పినపాక నియోజకవర్గ కంది వెంకటరెడ్డి, వైఎస్ఆర్‌టిపి దుమ్ముగూడెం మండలం అధ్యక్షులు ఉబ్బా సీతారాములు, వైఎస్ఆర్‌టిపి బూర్గంపాడు మండలం అధ్యక్షులు శెట్టి జాన్సన్, మండల నాయకులు సోడి చంద్రయ్య, కంది వెంకటరెడ్డి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారితో ప్రత్యేక సమావేశమై పలు మీద చర్చించడం జరిగింది, వైఎస్ఆర్‌టిపి నేతలు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని, అత్యధిక ఓట్లతో గెలిపించుకుంటామని, పినపాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు పాటుపడతామన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకి ఆదరణ పెరుగుతున్నదానికి సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని నిర్ణయించుకున్నారని వైఎస్ఆర్‌టిపి ఆ పార్టీ నేతలు అన్నారు.





మిని అంగన్వాడి టీచర్‌లను

## మెయిన్‌గా గుర్తింపు..

**శుభాకాంక్షలు తెలిపిన చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి**

**శామ్, ఆగష్టు28(కెరటం ప్రతినిధి)**

మిని అంగన్వాడి టీచర్‌లను మెయిన్ అంగన్ వాడి లుగా గుర్తించి అప్‌గ్రేడ్ చేసి వారి పదవి విరమణ వయస్సును 65 సంవత్సరాలకు పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ అంగన్‌వాడీ టీచర్లకు చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బాదావత్ శాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బాదావత్ శాంతి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ పాలనలో అంగన్‌వాడీల వ్యవస్థ బలోపేతమైందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు నేతృత్వంలో దాదాపు అన్ని కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించి.. గతానికి భిన్నంగా సేవలు అందిస్తున్నా రని, చిన్నారులకు బాల్య విద్యను అందిస్తున్నారన్నారు. చిన్న స్థాయి ఉద్యోగులను సైతం అక్కున చేర్చుకుని వారి కష్టాలను ఎరిగిన వారు మన కేసీఅర్ అని, అందుకే మిని అంగన్వాడిల వ్యత్యాసం తొలగించి అందరినీ సమానంగా చూస్తున్నదన్నారు. కేసీఅర్ మనసు చాలా పెద్దదని, ఎవరిని ఎక్కువ తక్కువగా చూడరని, అందరికీ సమాన న్యాయం చేస్తారని ఇది మరో మారు రుజువైంద న్నారు. మళ్ళీ కేసీఅర్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని, సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించుకోవాలని, లేకపోతే మళ్ళీ మనం ఎక్కడ మొదలు అయ్యామో అక్కడికే తీసుకెళ్తారని, తెలంగాణలో మనకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోరారు.

# ఎవరికైనా రూల్స్ ఒక్కటే..

- డిపార్టుమెంటైనా ఉపేక్షించేది లేదు
- కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై కే.నరేష్
- కొత్తగూడెం పోస్టాఫీస్ నుండి రుద్రంపూర్ వరకు స్పెషల్ డ్రైవ్
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఎస్సై కే. నరేష్ కౌన్సిలింగ్







**శామ్, ఆగష్టు28(కెరటం ప్రతినిధి)**

ఎవరైనా రూల్స్ పాటించాల్సిందేనని, డిపార్టుమెంటైనా ఉపేక్షించేది లేదని, చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై కే. నరేష్ తెలిపారు. సోమవారం కొత్తగూడెం పోస్టాఫీస్ నుండి రుద్రంపూర్ వరకు గల హైవే రోడ్‌లో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై కే. నరేష్, సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ చెకింగ్‌లో భాగంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లఘించి హెల్మెట్ ధరించకుండా, నెంబర్ ప్లేట్స్ లేకుండా ప్రయాణించే వారికి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. ఇందులో భాగంగానే కొత్తగూడెం పోలీస్ డిపార్టుమెంటులో విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్నందున అతనికి ఫైన్ విధించి కౌన్సిలింగ్ ఇవ్వటం కొనమెరువు. ఈ సందర్భంగా కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కె.నరేష్ మాట్లాడుతూ.. ఎంత ముఖ్యమైన పని ఉన్నాకూడా టూ వీలర్‌పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించటం, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవటం మరిచిపోవద్దన్నారు. తమ భద్రత ముఖ్యమైందని తమ కుటుంబం కొరకు అలోచించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై కె .నరేష్ కోరారు. రెప్పపాటులో జరిగే ప్రమాదం ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేశాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.



## టీసీఈఐ ఆధ్వర్యాన హైటెక్స్‌లో 29న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

**హైదరాబాద్, ఆగస్ట్ 27, 2023:**

భారతదేశంలో అతిపెద్ద ప్రాంతీయ ఈవెంట్స్ అసోసియేషన్ తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ), దాని కానిస్ట్యూయెంట్ అసోసియేషన్ తెలంగాణ ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసియేషన్ (టీఈఎఫ్ఏ) ఆధ్వర్యాన హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈనెల 29న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక, యువజన వ్యవహారాలు, క్రీడలు, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీసీఈఐ అధ్యక్షులు బలరాం బాబు, టీసీఈఐ జనరల్ సెక్రటరీ రవి బుర్రా, టీఈఎఫ్ఏ కార్యదర్శి సందీప్ జైన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హైటెక్స్ (హైదరాబాద్), తెలంగాణ టూరిజం శాఖ మద్దతు ఇస్తున్నాయి. ఈ ఈవెంట్‌లో వర్ధమాన ప్రతిభను ప్రోత్సహించేందుకు ఫొటో పోటీలు నిర్వహిస్తున్నారు. ఫొటోగ్రాఫర్ల సృజనాత్మకతను గుర్తించేందుకు ఫొటో ఎగ్జిబిషన్ కూడా ఉంది. ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్లచే ఫొటోగ్రఫీపై మాస్టర్ క్లాసులు నిర్వహించనున్నారు. ఇందులో విలువైన సమాచారాన్ని పంచుకోనున్నారు. ఫొటో కాంటెస్ట్ విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. వీటిని టోక్యో జపాన్ సెంటర్, అన్‌వ్రాప్ బిజినెస్, మార్ఫియస్ టూర్స్, అలంకృత రిసార్ట్, ఎస్పీఏ వారు అందజేయనున్నారు.

# రైతు గోస బీజేపీ భరోసా

# సభ గ్రాండ్ సక్సెస్..

- కదిలివచ్చిన అభిమానులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు
- ఖమ్మం సభ స్ఫూర్తితో రెట్టింపు ఉత్సాహంతో పార్టీని బలోపేతం చేస్తాం
- బీజేపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తాం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి రంగాకిరణ్

**శామ్, ఆగష్టు28(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమరశంఖాన్ని పూరించేందుకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగిన రైతు గోస బీజేపీ భరోసా బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, బహిరంగ సభకు కదిలివచ్చిన అభిమానులకు, కార్యకర్తలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి రంగాకిరణ్ ధన్యవాదాలు తెలిపారు. సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం సభ స్ఫూర్తితో రెట్టింపు ఉత్సాహంతో పార్టీని బలోపేతం చేస్తామని, బీజేపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి రంగాకిరణ్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో సోమవారం రోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి రంగాకిరణ్ మాట్లాడుతూ.. రైతు గోస బీజేపీ భరోసా సభను విజయవంతం చేసినందుకు రైతులకు, ప్రజలకు, కార్యకర్తలకు, బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. భద్రాద్రి జిల్లాలో బిజెపి లేదు అని చెప్పే వారికి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా హాజరైన ఖమ్మం సభ ఒక ఉదాహరణ అన్నారు. రానున్న రోజులలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బిజెపి బలమైన పార్టీగా నిలబడుతుందని, బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బిజెపియేనని తెలిపారు. ఖమ్మంలో నిర్వహించిన రైతు గోస బీజేపీ భరోసా సభ జిల్లాలో బీజేపీ నాయకత్వంలో, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, త్వరలోనే ఇంకా కొంతమంది నాయకుల జాయినింగ్ ఉంటాయని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగా కిరణ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, ఆయా మండలాల బిజెపి కార్యదర్శులు, ఓబిసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.










## రెండో ఏఎన్ఎంల భారీ రాస్తారోఖో

### క్రమబద్ధీకరణ హామీని అమలు చేయాలనీ డిమాండ్

**శామ్, ఆగష్టు28(కెరటం ప్రతినిధి)**

గత 13 రోజులుగా సమస్యలు పరిష్కారం చెయ్యాలని సమ్మె చేస్తున్న ఏఎన్ఏంలు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కలెక్టర్ కార్యాలయం ముందు పాల్వంచ రోడ్డులో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు ప్రభుత్వం స్పందించి చర్చల ద్వారా ఏఎన్ఎంల న్యాయమైన సమస్య లు నోటిఫికేషన్ రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులు గా క్రమబద్ధీకరించేవరకు పోరాడుతామని అన్నారు అవసరమైతే ప్రజా ఆరోగ్య శాఖలోని అన్ని శాఖల ఉద్యోగుల తో పోరాట వేదిక ద్వారా ఉద్యమాన్ని తీవ్రతారం చేస్తామని అయన తెలిపారు. మంత్రి హరీష్ రావు నిర్లక్ష్యంగా ఉండటం వలన ప్రజా ఆరోగ్య సేవలు కు ఆటంకం జరుగుతున్నా దున్నపోతు నిద్రలో మంత్రి ఉండటం నిర్లక్షము కనిపిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు కంచర్ల జమలయ్య, వేల్పుల మల్లికార్జున్, ఏఎన్ఏంల యూనియన్ జిల్లా అధ్యక్షులు సజ్జు బేగం, కార్యదర్శి ప్రియాంక, నాయకులు అరుణ, పార్వతి, సుమలత, పుష్ప, రాములమ్మ, సంధ్యారాణి, విరమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.





## వర్కర్స్ యూనియన్

## కేంద్ర నూతన కమిటి ఎన్నిక

- అధ్యక్షులుగా సీతారామయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజ్కుమార్ ఎన్నిక
- కొత్తగూడెం నుంచి ఐదుగురికి కేంద్ర కమిటిలో చోటు

**శామ్, ఆగష్టు28(కెరటం ప్రతినిధి)**

ఇటీవల గోదావరిఖనిలో జరిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) 16వ మహాసభలో కేంద్ర నూతన కమిటీ ఎన్నికైంది. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా కూనంనేని సాంబశివరావు, అధ్యక్షులుగా వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శిగా కె.రాజకుమార్, అదనపు ప్రధాన కార్యదర్శిగా మిర్యాల రంగయ్యలు ఎన్నికయ్యారు. అదేవిదంగా ఉప ప్రధాన కార్యదర్శులుగా కె. సారయ్య, కె.వీరభద్రం, వై.వి.రావు, ముస్కె, సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఎల్. ప్రకాష్, ఎం.వెంకటస్వామి, కేంద్ర కార్యదర్శులుగా వంగా వెంకట్ (కొత్తగూడెం), బాజీ సైదా, వై.రాంగోపాల్, మోటపలుకుల రమేష్, అక్బర్ అలి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా వి.మల్లికార్జున్ (కొత్తగూడెం), జి.వీరస్వామి (కొత్తగూడెం), జూపాక రాంచందర్, స్వామి, యూనియన్ సలహాదారుగా దమ్మాలపాటి శేషయ్య (కొత్తగూడెం), కోశాధికారిగా కె.సోమయ్య (కొత్తగూడెం)లతో పాటు 43 మందిని యూనియన్ కార్యవర్గ సభ్యులుగా, 147మందిని కౌన్సిల్ సభ్యులుగా యూనియన్ ప్రతినిధులు ఎన్నుకున్నారు. వీరిలో కొత్తగూడెం నుంచి ఐదుగురు ఉన్నారు. కాంట్రాక్టీకరణ, బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ, నూతన భూగర్భగనుల ఏర్పాటు, కార్మిక చట్టాల అమలు, చట్టాల కుదింపుకు వ్యతిరేకంగా, గుర్తింపు సంఘం ఎన్నికలు, వేజ్ బోర్డు ఎరియర్స్ చెల్లింపు వంటి అంశాలపై మహాసభ తీర్మాణం చేసిందని, వీటిపై దశలవారి ఆందోళనలకు పూనుకుంటామని యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి వంగా వెంకట్ తెలిపారు.

# అగ్రవర్ణ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పాలి

- బీఎస్పీ అధికారంలోకి వస్తేనే బహుజనుల జీవితాల్లో వెలుగులు
- యెర్రా కామేష్ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**శామ్, ఆగష్టు28(కెరటం ప్రతినిధి)**

అగ్రవర్ణ పార్టీలకు,అగ్రవర్ణ పార్టీల నాయకులకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి బీఎస్పీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చుంచుపల్లి తండాలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.యస్.ప్రవీణ్ కుమార్ ఎందుకు సీఎం కావాలి అనే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆరు నెలల ముందే



ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రవీణ్ కుమార్‌ను ఎందుకు ప్రకటిం చింది? అతను ఆరున్నర సంవత్సరాల ప్రభుత్వ సర్వీస్ కాలం మిగులుండగానే అత్యున్నత ఐపీఎస్ ఉద్యోగానికి ఎందుకు రాజీనామా చేశారనే పరిణామా లన్ని ప్రజలు జాగ్రత్తగా ఆలోచించాలన్నారు. గత 70 ఏళ్ళ పైగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత తెలంగాణలో కేవలం ఆధిపత్య వర్గాల నాయకులే ముఖ్యమంత్రులు అయ్యారని 90 శాతానికి పైగా ఉన్న బహుజనులు మాత్రం అడుగడుగునా తొక్కివేయబడి కేవలం కూలీలుగా జీవిస్తున్నారని,తరతరాలుగా మన తాతలు,తండ్రులు కూలీ పని మీద ఆధారపడి బతుకుతుంటే,ఆధిపత్య వర్గాలు మాత్రం మన భూములు గుంజుకొని ఫంహౌస్‌లు కట్టుకున్నారని ఇంకెంత కాలం మోసపోదామన్నారు.మళ్ళీ ఈసారి కూడా దోపిడీ దొరల మాయమాటలు నమ్మి వారికి ఓట్లేస్తే మరో సారి బొందలో పడి బానిసత్వంలో మునగడం ఖాయమని అందుకే అప్రమత్తంగా ఉండి బీఎస్పీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, భూక్యా శంకర్, భీముడు, కవిత, లక్ష్మీ పాల్గొన్నారు.






# అధునాతన గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్ట్ 28, 2023:**

అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ 23వ శాఖను సోమవారం గచ్చిబౌలిలో ప్రారంభించారు. ఇది హెయిర్ రీగ్రోత్, స్కిన్ ట్రీట్‌మెంట్‌లో ప్రముఖ బ్రాండ్‌గా పేరుగాంచింది. ఈ క్లినిక్‌లో అత్యున్నతమైన సేవలు కలవు. అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉంది. జుట్టు తిరిగి పెరగడానికి అందుబాటులో ఉన్న వెల్‌నెస్ సొల్యూషన్లను అందించడంలో ఇది అత్యంత ప్రాముఖ్యత పొందింది. పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడం లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అధునాతన గ్రోహెయిర్ అండ్ గ్లోస్కిన్ క్లినిక్ 2021లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. నిబద్ధత, కచ్చితమైన విధానంతో అభివృద్ధి చెందుతుంది. ఈ బ్రాండ్ 2024 నాటికి వంద క్లినిక్‌ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించింది. అధునాతన గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ సమగ్ర హెయిర్ ట్రీట్‌మెంట్ల క్లినికల్, నాన్-క్లినికల్ విధానాలను కలిగి ఉంది. వీటిలో పెర్క్యుటేనియస్ ఎఫ్యూఈ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, పీఆర్పీ ప్రోం, లేజర్ హెయిర్ థెరపీ, అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్ కాస్మెటిక్ సిస్టమ్ తదితర ఎన్నో ఉన్నాయి. ఎఫ్డీఏ ఇంకా.. క్లినిక్ హైడ్రాఫేషియల్, క్యూ స్విచ్ద్ లేజర్, కెమికల్ పీల్, బొటాక్స్, ఫిల్లర్స్, థ్రెడ్ లిఫ్ట్, ఫుల్ బాడీ లేజర్, ఫేస్ పీఆర్పీ, మొటిమలను తొలగించడం అనేక ఇతర చర్మ చికిత్సలను అందిస్తోంది. క్లినిక్‌లో అత్యాధునిక పరికరాలు ఉన్నాయి. ఈస్తటిక్ మెడిసిన్ రంగంలో ప్రపంచ స్థాయి నిపుణులచే నిశితంగా నిర్వహించబడే పేటెంట్ పొందిన హై-ఎండ్ మెషినరీని కలిగి ఉంది. ఇది అద్భుతమైన ఫలితాలను రాబట్టడానికి వీలవుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిమ్స్ ప్రొఫెసర్, హెచ్వోడీ, జనరల్ మెడిసిన్, జెరియాట్రిక్స్ డాక్టర్ వై సత్యనారాయణ రాజు, నటుడు రవివర్మ హాజరయ్యారు. గౌరవ అతిథి, శరన్ వెల్ జే, బ్రాండ్ ఓనర్, మేనేజింగ్ డైరెక్టర్, అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్‌బీ ఫ్రాంచైజీ యజమానులు హరిణ్య గౌని, శ్రీధర్ పురుషోత్తం, డాక్టర్ రాధిక రెడ్డి యాదాటి సిబ్బంది పాల్గొన్నారు.



## నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బంది

# 31 నుంచి సమ్మె బాట

**శామ్, ఆగష్టు28(కెరటం ప్రతినిధి)**

ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడం జిల్లా ప్రెసిడెంట్ ప్రసాద్ ఈరోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారి కార్యాలయం ముందు నిరసన తెలియజేసి, అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా, జిల్లా ఏఐటీయూసీ ప్రెసిడెంట్ న రాటి ప్రసాద్ మాట్లాడుతూ 16ఏళ్లుగా నేషనల్ హెల్త్ మిషన్ లో వివిధ కేటగిరిలో స్టాఫ్ నర్స్, ఎల్టి, పార్మాసిస్టు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, స్వీపర్లు ,శానిటేషన్ సిబ్బంది, చాలి చాలని వేతనాలతో పనిచేస్తున్నారని, నేటికీ ప్రభుత్వం రెగ్యులర్ చేయక పోవటం చోచనీయమన్నారు. ఈ నెల 31నుంచి నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ కేడర్ల ఉద్యోగులు సమ్మె బాట పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి సమ్మె నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కోరినారు. జిల్లా కలెక్టర్ ప్రియాంకకు వినతి పత్రం అందించుట జరిగింది. ఈ కార్యక్రమమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు జమలయ్య, మల్లికార్జన్, సునీత, వీ.శ్రీనివాసరావు, జి.శ్రీనివాస్, పావని, అజమాత్, ఎం. సంగీత, పీ.ప్రశాంత్, కే.సౌందర్య, ట్.సుమలత, జీ.లక్ష్మి, రాములమ్మ, శేషమ్మ, జి.వెంకటేశ్వర, పెద్దమ్మ, చ.సునీత, ఎం.జ్యోతి, ఆర్.లత, ఎం.స్ఫూర్తి కుమారి, ఎం.స్పందన, బి.దిలీప్, జ్.సుధాకర్, డీ.సరితా, జి.శ్యామల, స్.రాధమ్మ, జి.సరళకుమారి, కే.యాకుబ్ రెడ్డి, న.శ్రీనివాసరావు, బి.లక్సమం, బి.ద్వారకానాద్, ట్.లక్ష్మి, బి.లలిత, బి.సుమతి, ఎం.మేరీ, కే.అచ్చుమ్మ, డీ.వీరన్న, కే.నాగమణి, డ్.సంధ్యారాణి తదితరాలు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ చారిత్రాత్మకం

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, ఆగష్టు28(కెరటం ప్రతినిధి)**



ఏఐసీసీ అధ్యక్షులు అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ చారిత్రాత్మకమనీ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీలపై తీసుకున్నటువంటి నిర్ణయం గొప్ప విషయమని పేద బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందన డానికి ఈ డిక్లరేషన్ ఉదాహరణ అన్నారు. దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, దళితులు, గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం భూములు ఇస్తే సీఎం కేసీఆర్ కుటుంబం వాటిని లాక్కునే కార్యక్రమం మొదలుపెట్టిందని విమర్శించారు. పేదల కోసం సంక్షేమ పథకాలను ప్రకటించి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే మాత్రమే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్ ద్వారా అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షలు, పోడు భూములకు పట్టాలివ్వడం, ఎస్సీ, ఎస్టీలకు 3 కార్పొరేషన్ల ఏర్పాటు, కాంట్రాక్ట్ పనుల్లో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు, రాష్ట్రంలో కొత్తగా 5 ఐటీడీఏల ఏర్పాటు, 10వ తరగతి పాసైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.10వేల ఆర్థిక చేయూత, ప్రతి మండలంలో ఒక గురుకుల పాఠశాల ఏర్పాటు, డిగ్రీ, పీజీ చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వసతి కల్పించడం, ఎస్సీల రిజర్వేషన్లు 18 శాతానికి పెంచి, ఎస్సీ వర్గీకరణ కోసం చర్యలు తీసుకుంటామని, సమ్మక్క సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా ప్రతి గూడెం, తండా గ్రామ పంచాయతీలకు ఏటా రూ.25 లక్షలు కేటాయింపు చేస్తామన్నారు. వర్గ విభేదాలను పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు, కలిసి కట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాష్ట్రంతో పాటుగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ హావ నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తమ పిల్లల భవిష్యత్ మారుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని సీతారాములు అన్నారు.